షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 29 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

## మదనా పురం గురుకులంలో డేంజర్ బెల్స్

# ఇంకెన్నాళ్లు ఈ చావు కేకలు





**అరణ్యాన్ని తలపిస్తున్న గురుకుల స్కూల్**

**ఆగని నిరుపేద విద్యార్థుల మరణాలు**

**గురుకుల స్కూల్ నిధులు11సంవత్సరాలుగా మింగింది ఎవరు**

**పేద విద్యార్థుల కోట్ల రూపాయల సొమ్మును దారి మళ్లించి దోచేశారా..?**

**దుర్భరమైన పరిస్థితిలో పాములు తేళ్ళు విష పురుగులు తో పాముల పుట్టలుగా మార్చిన అక్రమార్కులు ఎందరున్నారు..?**

**చల్లని నీటితో స్నానాలు కుళ్లిన కూరగాయలు నీళ్ల చారు తో వంటలు**

**మదనా పురం గురుకులాల్లో డేంజర్ బెల్స్**

**గురుకులాలకు కేటాయిస్తున్న సొమ్ము ఎటు ఎటుపాయే**

**సమస్యలకు నిలయాలు గురుకుల హాస్టళ్లు**

**ఆలనాపాలనా లేక అస్తవ్యస్తమైన గురుకులాలు**

**విసిగిపోయి సమస్య పరిష్కారం కోసం రోడ్ ఎక్కిన విద్యార్థులు**

**అరకొర వసతులు అధ్వానంగా పరిసరాలు**

**విద్యార్థుల మరుగుదొడ్లు స్నానాల గదులు దుర్మార్గమైన కంపు వాసన**

**నిండు నిర్లక్ష్యంతో పర్యవేక్షణ లేక పక్కదారి పడుతున్న వైనం**

**సమస్యలతో పేద నిరుపేద విద్యార్థుల సాహసం**

**ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను గురుకుల లో చదివించాలి**

**డబ్బు ఉన్నోడికి ఒక న్యాయం లేని పేదోడి కి ఒక న్యాయం**

**పేద విద్యార్థుల ఆలోచన ఐఏఎస్ ఐపీఎస్ శాస్త్రవేత్తలు కావాలన్నా వారి తల్లిదండ్రుల కలను తుంగలో తొక్కుతున్నారా...??**

**తీవ్రంగా ఖండిస్తున్న మేధావులు ప్రజాసంఘాలు విద్యార్థి సంఘాలు ప్రతిపక్షాలు**

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 28**

సంక్షేమ హాస్టళ్లు సమస్యలకు నిలయాలుగా మారాయా?మౌలిక సదుపాయాలు లేక గురుకుల పాఠశాలలు పిల్లలకు శాపాలు గా దర్శనమిస్తున్నాయి.గురుకుల స్కూల్ కు కేటాయించిన ఫండ్స్ నిధులు 11 సంవత్సరాలుగా దోచుకు తిన్నది ఎవరని,పేద విద్యార్థుల కోట్ల రూపాయల సొమ్మును దారి మళ్లించి పంచుకున్నది ఎవరని మేధావులు ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నారు.ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను గురుకులాల్లో చదివించాలని,డబ్బు ఉన్నోడికి ఒక న్యాయం లేని పేదోడి కి ఒక న్యాయమా ఇది ఎక్కడి న్యాయం,ఇంకెన్నాళ్లు ఈ చావు కేకలు అంటున్నారు.గురుకుల పాఠశాల కేటాయిస్తున్న లక్షలకు లక్షల్లో నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయని సిబిఐ విచారణ జరిపించాలని మేధావులు ప్రజాసంఘాల ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నారు. పేద విద్యార్థుల ఆలనా పాలన లేక హాస్టళ్లు అస్తవ్యస్తంగా మారుతుంటే జిల్లా అధికారుల మౌనం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆరోపిస్తున్నారు. జరుగుతున్న పరిణామాలు చూస్తే ఔనని సమాధానం వస్తుంది.చదువులమ్మ ఒడి సర్కార్ బడి...ఆ బడిలో చదివే పేద పిల్లలకు వసతి కల్పించే సంక్షేమ హాస్టళ్ళలో విద్యార్థులు అస్వస్థతకు గురికావడం... అనూహ్యంగా ప్రాణాలు కోల్పోవడం కలకలం సృష్టిస్తుంది.ఇక్కడ అక్కడ అనే తేడాలేదు..వనపర్తి జిల్లా మదనా పురం మండలం గురుకుల పాఠశాలలో గతంలో ఒక విద్యార్థి మృతి చెందగా ..మళ్లీ అదే రిపీట్ తో మదనా పురం బాలుర గురుకుల పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న ప్రవీణ్ (13) అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానిక మండల పరిధిలో కొన్నూర్ చెందిన తప్పెడ శ్రీనివాసులు, సత్తెమ్మ దంపతులు తమ పిల్లలతో కలిసి బతుకుదెరువు కోసం హైదరాబాద్ వెళ్లారు.వారి చిన్న కుమారుడు ప్రవీణ్ హైదరాబాద్ లోనే గురుకుల పాఠశాలలో సీటు వచ్చింది.

అక్కడే చదువుతుండగా తల్లిదండ్రులు తిరిగి తమ సొంత ఊరుకు రావాలని ఉద్దేశంతో తమ కుమారుడిని మదనా పురం గురుకుల పాఠశాలలో 2 నెలలు క్రితం చేర్పించారు. బుధవారం ఉదయం విద్యార్థులు అల్పాహారం తీసుకున్న తర్వాత హాస్టల్ బిల్డింగ్ లో ఒక్కడే ఒంటరిగా ఉండడంతో తరగతి గదిలోకి వెళ్లగా ప్రవీణ్ ఒంటరిగా ఉండడంతో గదిలో తన బెడ్ బెడ్ షీట్ దుప్పటి తో ఫ్యాన్ కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

హుటాహుటిన వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.ప్రభుత్వ విద్య పర్యవేక్షణ లోపంతో ప్రమాదంలో గురుకులాల్లో డేంజర్ బెల్స్.. మోగుతున్నాయి.గురుకుల పాఠశాలలో ఆగని మరణాలు విద్యార్థుల ప్రాణాలను తీస్తు ప్రమాద ఘంటికలు మోగుతుంటే జిల్లా అధికారుల పాలన నిద్ర వ్యవస్థలతో ఉంటుందని మండిపడుతున్నారు. ఎలా చనిపోయారో స్పష్టత లేక మిస్టరీగానే మారి సర్వత్రా ఆందోళనకు గురి చేస్తోంది.





అధ్వాన్న పరిస్థితిలో గురుకులం...700 మంది విద్యార్థులు ఉన్న గురుకులంలో అధ్వాన్న పరిస్థితులు ఉన్నాయి. గతంలో ఒకరు ఇప్పుడు ఒకరు ఇద్దరు విద్యార్థులు మృతి చెందడం మరియు కొందరు విద్యార్థులు గతంలో పాము కాటు కు గురి కావడం అస్వస్థతకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయని విద్యార్థులు అంటున్నారు.గురుకులంలో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనం ఉన్నప్పటికి కనీస సౌకర్యాలు లేక పిల్లలను పట్టించుకునే వారు కానరాక దుర్భర పరిస్థితిల్లో పిల్లలు చదువుకునే దుస్థితి నెలకొందని ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు,ప్రతిపక్షాలు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. 12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గురుకులం అపరిశుభ్రమైన వాతావరణంలో కరెంట్ ఉన్నా ఫ్యాన్ లు ఉండవు... డైనింగ్ హాల్ ఉన్నా మెను ప్రకారం భోజనం పెట్టరు.గ్రౌండ్ ఉన్నా ఆడుకునే లా పరిసరాలు అనుకూలంగా లేని పరిస్థితులు ఉన్నాయి.వాటర్ ఫిల్టర్ చెడిపోవడం తో భగీరథ నీరు తాగుతున్నా మని,భోజనశాల నుంచి నీళ్ల కోసం కొళాయి దగ్గర వాటర్ బాటిల్ తెచ్చుకుని తాగుతున్నామని విద్యార్థులు చెప్తున్నారు.చల్లటి చలి కాలంలో చల్లని నీటితో గజగజ వణుకుకుంటూ స్నానాలు చేయాలని కొంతమంది విద్యార్థులు వారి బాధలు చెప్పుకుంటూ ఏడుస్తున్నారు.ఈ దుస్థితికి కారణం ఎంటో చెప్పే నాధుడే లేడు.

### విషపు పురుగులు, తేళ్ళు, పాములతో సావాసం

దుర్భరమైన పరిస్థితిలో పాములు,తేళ్ళు,విష పురుగులతో సావాసం చేస్తున్నారు పిల్లలు.

గురుకులంలో ఇద్దరు విద్యార్థులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతుంది.నేడు ఒకరు గతంలో ఒకరు మృతి చెందడంతో భయాందోళనకు గురి అవుతున్నారు.ఇద్దరు మృతి, అస్వస్థతకు గురి కావడంతో పేరెంట్స్ భయాందోళన చెందుతూ పిల్లలను స్వగ్రామాలకు తీసుకెళ్ళారు.హాస్టల్ లో సీటు వచ్చిందంటే సంబరపడ్డాం.. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో భయపడాల్సి వస్తుందని విద్యార్థులతో పాటు పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అస్తవ్యస్తంగా ఉన్న హాస్టల్లో పిల్లలను చదివించాలంటే భయమేస్తుందని అంటున్నారు.

చల్లటి కొళాయి నీళ్ళ,లేకపోతే హౌస్ లు,వండడానికి కుళ్ళిన పుచ్చులు పోయిన కూరగాయలు,నీళ్ల చారు తో భోజనం పెడుతున్నట్లు తింటే రోగాలు వస్తున్నాయని కొందరు విద్యార్థులు తెలిపారు.

అంతేకాక కిటికీలకు రూంలకు దోమ తెరలు ఏర్పాటు చేయకపోవడం,ఫ్యాన్లు సరిగ్గా తిరగక పోవడంతో దోమలు ఈగలతో విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం తో పాములు పుట్టలు,తేళ్ల లాంటి విషపూరిత పురుగుల కాటుకు విద్యార్థులు గురవుతున్నారు. దుర్వాసనతో బాత్రూములు మురికి నీరు సైతం వసతి గృహాల చుట్టూ చేరడంతో దోమలు,క్రిమి కీటకాలు తో అనారోగ్య బారిన పడుతున్నారు.దీంతో పాటు దోమల నివారణకు చర్యలు తీసుకోకపోవడంతో రాత్రివేళ సరిగా నిద్రపోవడం లేదని కొంతమంది విద్యార్థులు ఏడుస్తున్నారు.బడుగు, బలహీనవర్గాలకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన గురుకులాల పై పర్యవేక్షణ కరువవుతున్నది.

తరచూ ఏదో ఒక ఘటన వెలుగులోకి రావడం ఆందోళన కలిగిస్తున్నది.విద్యార్థుల మరణాలు,అస్వస్థత లాంటి ఘటనలు జరిగినప్పుడే హడావుడి చేస్తున్నా ఆ తర్వాత షరామామూలే అవుతున్నది. ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు పాఠశాలలను సందర్శించి,

బసచేసిన ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.ఫలితంగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు తయారు కాగా, సమస్యలు పరిష్కారం కాక విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. వసతి గృహంలో టాయిలెట్ల నిర్వహణ సైతం సక్రమంగా లేకపోవడంతో నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్గంధం వెదజల్లే పరిస్థితి ఏర్పడుతున్నాయి. ఇలాంటివి భవిష్యత్తులో పునరుద్ధం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, పేద విద్యార్థులకు కేటాయించిన దోచుకు తిన్న అక్రమార్కులను గురుకులాలకు కేటాయించిన డబ్బులను రికవరీ చేయాలని ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు ప్రతిపక్షాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.






వెలుగు
శుక్రవారం 29
నవంబర్ 2024

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన గీతాంజలి స్కూల్ విద్యార్థులు

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 28:** నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు గీతాంజలి పాఠశాల ప్రిన్సిపాల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 న హనుమకొండ జెఎన్ఎస్ గ్రౌండ్స్ లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో గీతాంజలి పాఠశాల విద్యార్థులు అండర్-8 అండర్ -10 అండర్ -12 కేటగిరీల లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు అని అన్నారు అథ్లెటిక్స్ పోటీలో భాను యశ్వంత్ అభినవ్ రామ్ తనుష్ వెంకట సుస్వర ప్రత్యూష ఆరాధ్య హర్ష వర్ధన్ నేష్ కుమార్ దేవాంశ్ కరుణి శ్రీఖ మేఘన లు పాల్గొనగా వీరిలో భాను శ్రీ శ్రీఖలు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ విద్యార్థులు డిసెంబర్ ఒకటవ తారీఖున మంచిర్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి



సుబ్బారావు ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ స్టేట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ సారంగపాణి ఇంచార్జి రాధా వ్యాయామ ఉపాధ్యాయులు మహేష్ రజిత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు.

# ప్రజాపాలన వారోత్సవాల పై జమ్మికుంట మున్సిపల్ అధికారులతో సమీక్ష





### వార్డులలో పనులు పూర్తి చేయాలి...
### మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 28:** జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలో మరి కొద్ది రోజుల్లో ప్రారంభమయ్యే ప్రజాపాలన వారోత్సవాలలో భాగంగా వార్డులలో ఉండే వార్డ్ ఆఫీసర్లు వార్డు కన్వీనర్ గా వ్యవహరించి, వార్డులలో ఉన్న ప్రతి సమస్యను గ్రహించి, వార్డులలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ, వార్డ్ ను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. గురువారం మున్సిపల్ వార్డు అధికారులు జూనియర్ అసిస్టెంట్, రెవిన్యూ సిబ్బంది తో మున్సిపల్ చైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ లు సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమం ప్రారంభించే ముందు వాణిజ్య ప్రాంతాల్లోని అన్ని చెత్త డబ్బాలను శుభ్రం చేయాలి. డ్రెయిన్ల లలో పూడిక తీయడం రేపటి నుండి ప్రారంభమవుతుందని, 30 నవంబర్, 2024 లోపు సిల్ట్ ఎత్తివేత పూర్తవుతుందన్నారు. స్థానిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడానికి కళాకారులను గుర్తించడం జరుగుతుందని, డిసెంబర్ 01 వ తేది నుండి 9వ తేది వరకు నిర్వహించే కార్యక్రమంలో వారిని పాల్గొనడానికి సిద్ధంగా ఉంచాలన్నారు. కార్యక్రమం పూర్తయ్యే వరకు మునిసిపల్ సిబ్బందికి సెలవులు మంజూరు చేయబడవని వారు తెలిపారు. వాటితో పాటు మీ వార్డులలో ఇంటి పన్ను, నల్ల పన్ను వసూళ్ళు పూర్తి చేయాలని, ఇప్పటి వరకు 49 శాతం మాత్రమే అయిందని, మిగతా బిల్లుల వసూళ్ళు పూర్తి చేయాలనీ, మునిసిపల్ పరిధిలోని ప్రజలు ఇంటి పన్ను, నల్ల పన్ను చెల్లించి, పట్టణ అభివృద్ధి కి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ ఈ నరేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణి లతో పటు పలువురు వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు..



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి నవంబర్ 28:** హుజురాబాద్ మండలంలో సామాజిక సంఘ సేవకర్త స్వర్గీయ మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి వేడుకలు గురువారం జరిగాయి. పట్టణంలోని జమ్మికుంట రోడ్డు లో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి జ్యోతిరావు పూలే కమిటీ చైర్మన్, అంబేద్కర్ వాదులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు , బలహీన వర్గాల అభివృద్ధి మహిళల సాధికారతకు కృషి చేశారన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పూలే జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, పట్టణ సిఐ తిరుమల్ గౌడ్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ ఖలీద్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సొల్లు బాబు యేముల పుష్పలత, మిడి దొడ్డి రాజు, రత్నం వేల్పుల ప్రభాకర్ రామ్, రాజేశ్వర్, బొంగు రవీందర్, ఎర్రబోజు నారాయణ, కొలిపాక సమ్మయ్య, బండారి సదానందం, తునికి రవి, ఎండి రియాజ్, మేకల మొగిలయ్య, మొలుగు శ్రీధర్, ఇల్లెందుల సమ్మయ్య, చందుపట్ల జనార్దన్, మోరె తిరుపతి, వేణు, ప్రతాప నాగరాజు, సొల్లు సునిత, ఎస్ కె జలీల్, గొస్కుల మధుకర్, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు సన్మానం



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి నవంబర్ 28:** హుజురాబాద్ మండలంలోని మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో వైస్ ప్రెసిడెంట్ బోడిగ మల్లయ్య ప్రధాన కార్యదర్శి రొంటలా సుమన్ ల ఆధ్వర్యంలో హుజురాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా తునికి రవి (వకీలు) ఎంపికై నందున ఆయనను సన్మానం చేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమం లో పాల్గొన రామ్ శంకర్ గౌడ్ మాజీ సర్పంచ్ కౌన్సిలర్ ముక్క రమేష్, సంగెం భాస్కర్ మరియు వేల్పుల రత్నం వేల్పుల ప్రభాకర్ ఎర్ర రాజు కండె తిరుపతి మార్త రవీందర్ మోరే సతీష్ బండ కిషన్ బొడ్డు ఐలయ్య మట్టెడ ప్రకాష్ తునికి సమ్మయ్య రామ్ రాజేశ్వర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అణగారిన కులాల అభ్యున్నతికి పాటుబడ్డ మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 28:** సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతిబా పూలే అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఆయన పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్ వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మహేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత, మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి, వికలాంగుల జిల్లా అధ్యక్షులు గంజాయి రమేష్,
ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పాత నాటి కృష్ణయ్య, వనపర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్ లు, జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా సమన్వయకర్త నందిమల్ల చంద్రమౌళి, మాజీ జడ్పిటిసిలు మాజీ ఎంపీపిలు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు మైనార్టీ నాయకులు ఆయా మండలాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### – జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి నవంబర్ 28:** పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను వంటశాల ను స్టోర్ రూంను తనిఖీ చేశారు. ఫుడ్ ప్రొవిజన్స్ ని పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం గురించి తగు సలహాలు సూచనలు సూచించారు. భోజనం రోజూ వారి మెను ప్రకారం అందించాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం మెయిన్ గేట్ కోసం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ల గా కలెక్టర్ వెంటనే కావలిసిన ఎస్టీమేషన్ సిద్ధం చేయాలని ఆర్డిఓ కు ఆదేశించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, టాయిలెట్లను శానిటేషన్ చేయించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, పాఠశాల నిర్వహణలో కాని , భోజన ఏర్పాట్లలో కాని ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్ డిఇఓ రామ్ ఎమ్మార్వో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆసరాగా ప్రజా ప్రభుత్వం

### కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలమల్లు



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి నవంబర్ 28:** పేద ప్రజలకు ఆసరాగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలమల్లు అన్నారు. మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచందర్ నాయక్ ఆదేశంతో సిఎం ఆర్ఎఫ్ లబ్ధిదారు మల్లికంటి ఎల్లమ్మ కు 28000 రూపాయల చెక్కు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని రాష్ట్రంలోనే పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదల కోసం సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 2 వందల లోపు యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా, పంటల భీమా పథకాలతో రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి నవంబరు 28:** మండలంలోని ముత్యంపేట్, కుస్తాపూర్ గ్రామాలలో గురువారం రోజున పాక్స్ ఐకేపీ సెంటర్లలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏవిధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని తనిఖీ చేశారు. ఇప్పటి వరకు ధాన్యం ఎంత వరకు కొనుగోలు చేశారు ఇంకా ఎంతవరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలాగే సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ఇస్తున్న 500 రూపాయల బోనస్ ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాలు బోనస్ ని జమ చేయాలని అలాగే మిగతా రైతులకు ప్రభుత్వ సెంటర్ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ వేగవంతంగా రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాస్ డిఆర్డిఓ రఘు వరుణ్ ఎమ్మార్వో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డిసెంబరు 30 న నల్గొండలో సిపిఐ పార్టీ వంద వసంతాల ఉత్సవాలు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 28:** డిసెంబర్ 26 నాటికి భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్భవించి వంద సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో డిసెంబర్ 30 న నల్లగొండలో వంద వసంతాల ఉత్సవాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ తెలిపారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాస పురం గ్రామంలో ఆ పార్టీ కార్యదర్శి పరశురాములు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వెంకటేష్ మాట్లాడుతూ రైతు కూలీలు కార్మికులు శ్రమజీవులు కష్టజీవులు ఉపాధి కూలీల కోసం అలాగే పేద ప్రజల ఇంటి స్థలాల కోసం సిపిఐ తలపెట్టిన అనేక పోరాటాల్లో శ్రీనివాస పురం గ్రామం ముందుండి పోరాడిందని గుర్తు చేశారు. నల్లగొండలో జరిగే సిపిఐ వంద వసంతాల సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య గిరబోయిన స్వామి చౌడబోయిన పరశురాములు చౌడబోయిన సత్యనారాయణ దండు నరసింహులు అంజయ్య రాజు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొలనుపాకలో మహాత్మ జ్యోతిరావు పూలే కు ఘన నివాళులు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 28:** సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలందరికీ విద్య అందాలని కృషి చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుంగ కుమార్ గడ్డం నాగరాజు మామిడాల కిరణ్ పుప్పాల మహేష్ బల్లెపు శ్రీకాంత్ మద్దూరి సత్తయ్య మేకల రాజలింగం గంగరబోయిన నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లెందుల లింగయ్య కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు...



**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి నవంబరు 28:** మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యం కారణాల వల్ల ఉల్లెందుల లింగయ్య మరణించారు వారి కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ నాయకులైన బొడ్డు వెంకన్న నవిల సావిత్రమ్మ లు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ లింగయ్య భార్య సుక్కమ్మ కుటుంబానికి 50 కేజీల బియ్యం 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారితో పాటుగా కాంగ్రెస్ నాయకులు బొడ్డు వెంకన్న, కోల మల్లయ్య, ఉల్లోజు జానయ్య, బొడ్డు వీరన్న, ఉల్లేందుల ప్రభాకర్, బంటు వెంకన్న, నవిలా గోపయ్య, పాల్వాయి వెంకన్న, బంటు ఎల్లయ్య, బొడ్డు ఉపేందర్, కంచనపల్లి ఉప్పలయ్య, గుండా రామన్న, నక్క రాము, ఉల్లెందుల బిక్షం, ఉల్లెందుల రామన్న, చింతోజు ధనమ్మ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## జ్యోతిబా పూలే కు ఘన నివాళి



**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి నవంబరు 28:** మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే సేవలను స్మరించుకుంటూ బహుజన వర్గాల కోసం ఆయన చేసిన పోరాట పటిమను స్మరించుకుంటూ అనునిత్యం బహుజనుల కోసం బహుజనుల బాగు కోసం కృషి చేసిన వారికి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి మరిపెడ అధ్యక్షుడు అల్వాల ఉమేష్ చందర్, తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర సభ్యుడు ముక్కంటి సాయి చరణ్ పటేల్ కార్యదర్శి నలబోతు ముస్తఫా,టౌన్ యూత్ ప్రెసిడెంట్ వేమునూరి శ్రవణ్, గుగ్గిళ్ళ ప్రభాకర్ గాడిపల్లి వెంకన్న,నితీష్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు

## మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గా మడూరి సోమన్న గౌడ్



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 28:** గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గా ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లో ఫోర్ మెన్ గా విధులు నిర్వహించిన రిటైర్డు ఉద్యోగి మడూరి సోమన్న గౌడ్ ను నియమించబడ్డారు. ఈ మేరకు నియామక పత్రం గురువారం మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ అందించారు. ఈ సందర్బంగా మోకు దెబ్బ రమేష్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘానికి గత కొన్నేళు ్లగా సోమన్న గౌడ్ చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవిలో నియమించడం జరిగిందన్నారు. తనకు రాష్ట్ర కార్యదర్శి పదవి రావడానికి సహకరించిన జిల్లా గౌరవ అధ్యక్షులు ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్ కు, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్, జక్కుల మధు గౌడ్ కు నన్ను నియమించిన స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కు సోమన్న గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## మాస్టర్ విజయ్ కూ ఘన సన్మానం



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 28:** ఆల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా కుంగ్ ఫు కరాటే మాస్టర్ నలవాల విజయ్ ను పెబ్బేరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల నాయకులు గోల్డ్ బాల్ స్వామి సీతార వెంకటేశ్వర్లు,వాకిట బాలరాజు,తిరుమలేష్ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు సుధాకర్ లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి విద్యార్థులకు యుద్ధ విద్యలు నేర్పిస్తూ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికవ్వడం అభినందనీయం అన్నారు. యువత చెడు మార్గంలో పోకుండా ఇలాంటి యుద్ధ విద్యలు నేర్చుకొని మంచి నైపుణ్యం కలిగి భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలని ఆకాంక్షించారు.

## జ్యోతిరావు పూలే కు ఘన నివాళి



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి నవంబర్ 28:** మెట్ పల్లి పట్టణంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతిని పురస్కరించుకుని జాతీయ రహదారిపై గల పూలే విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బీసీ జేఏసీ చైర్మన్ పుప్పాల లింబాద్రి కన్వీనర్ తోగిటి అంజయ్య లు మాట్లాడుతూ దేశంలో మహాత్మ జ్యోతిబాపూలే బడుగు బలహీన వర్గాలకు చదువులు నేర్పించిన మహానుభావుడని పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు మెట్ పల్లి మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లింగం రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శేర్ నర్సారెడ్డి రాజగోపాల్ ఎల్లేష్ రమేష్ నరేందర్ రాజేందర్ రవి యాసిన్ తదితరులు పాల్గొన్నారు

# రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి నవంబర్ 28 :** మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం లో వ్యవసాయం ప్రజా పాలన ప్రథమ సంవత్సరం సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కూన గోవర్ధన్ రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ పల్లి మార్కెట్ యార్డులో ఈ నెల 28, 29, 30 తేది లో రైతుల పండుగ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్కెట్ యార్డులో ఇప్పటి వరకు దొడ్డు రకం ధాన్యం సుమారు 10,000 క్వింటాల్ లు కొనుగోలు చేశారు. వేం పేట గ్రామంలో సన్న రకం ధాన్యం కొనుగోలు చేశారు. ఇట్టి సన్న రకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని రూ.500 బోనస్ పొంది సద్వినియోగం చేసుకోగలరని రైతులను కోరారు. మన తెలంగాణ ధాన్యం ఉత్పత్తిలో దేశంలో మొదటి స్థానంలో ఉన్నది. రైతులకు రుణమాఫీ రూ. 18,000 కోట్లు మాఫీ చేయనైనది. కాని కొంతమంది రైతులకు మాఫీ కాని వారికి మరల మరో విడత తేది.30 లోపు 4,00,000 మందికి రూ. 2,00,000 లోపు ఉన్న లోను వారికి మాఫీ అయితదని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రైతుల పాలనని రైతుల అభివృద్ధి చేసేదే కాంగ్రెస్ ప్రజా పాలనని అని అన్నారు అలాగే తేదీ 28, 29, 30 తేది ల్లో చలో మహబుబ్ నగర్ కార్యాక్రమంలో రైతులు పాల్గోని విజయవంతం చేయగలరని కోరారు.
ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు అందె భవిత రాణి గోరుమంతుల ప్రవీణ్, సంగు గంగాధర్ మానాల లింగా రెడ్డి పుల్లూరి నవీన్ కుమార్ కార్యదర్శి ఇంద్రసేనా రెడ్డి ఆపరేటర్ సతీష్ కుమార్ సిబ్బంది రైతులు పాల్గోన్నారు.

## మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలే కు ఘన నివాళి



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి నవంబర్ 28:** బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతి పూలే అని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ అన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పూలే వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధి గా పాల్గొని ప్రసంగించారు. పూలే ఆశయాలను నేటి తరం కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, జాయింట్ కార్యదర్శి రాంపల్లి జగన్ సీనియర్ ఈసి మెంబెర్ ఒజ్జెల శ్రీనివాస్ సీనియర్ న్యాయ వాదులు రాజ్ మహ్మద్ మగ్గిడి వెంకట నర్సయ్య, జిల్లా వెంకటేశ్వర్లు, వడ్డేపల్లి శ్రీనివాసన్, బర్ల లక్ష్మణ్, దయ్య రాజారాం, గండ్ర ప్రవీణ్ రావు, కోటగిరి వెంకటస్వామి కంతి మోహన్ రెడ్డి ఏలేటి రామ్ రెడ్డి, బద్దం లక్ష్మారెడ్డి బోడ లక్ష్మణ్, గడ్డం శంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జేడి సుధాకర్ తదితరులు ఉన్నారు.

# నెరవేరిన ఎన్నో ఏళ్ల కల

-మొదటిపేజీ తరువాయి
డివిజన్గా ఏర్పాటు చేస్తే ఎంతో ప్రయోజనం కలగనుంది.

**ఎన్నో ఏళ్ల కల..**

కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ.. ఇక్కడి ప్రజల ఎన్నో ఏళ్ల కల. 2014లో రాష్ట్ర విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఇందు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం 150 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. అయితే 2017లో దేశంలో ఎక్కడ కూడా కోచ్ ఫ్యాక్టరీల అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి విరుద్ధంగా2018 ఏప్రిల్లో మహారాష్ట్రలోని లాతూర్లో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు రూ.625కోట్ల బడ్జెట్ను కేటాయించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ నుంచి కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఒత్తిడి పెరగటంతో 2023 జూలై 8న కాజీపేటలో 160 ఎకరాల్లో రైల్వే వ్యాగన్ తయారీ పరిశ్రమకు ప్రధాని మోదీ భూమి పూజ చేశారు. 2025లోగా పూర్తయ్యేలా రూ.521కోట్లతో ఈ పరిశ్రమను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. అయితే కోచ్ ఫ్యాక్టరీతో సుమారు 60వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని.. వ్యాగన్ పరిశ్రమ ద్వారా 2వేల మందికి కూడా ఉపాధి లభించే అవకాశాలు లేవని స్థానికులు పేర్కొంటున్నారు.

**డివిజన్కు అన్ని అర్హతలు..**

ఏపీ నుంచి విడిపోయాక రైల్వే కనెక్టివిటీ తక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ మారింది. దీంతో తెలంగాణలో కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వెళ్లాయి. అయితే ప్రధానంగా దక్షిణ భారతదేశ రైల్వేకు గేట్వేగా ఉన్న కాజీపేటను డివిజన్గా ఏర్పాటు చేయాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. కాజీపేట మీదుగా ఉత్తర, మధ్య భారతదేశానికి రైళ్లు నడుస్తున్నాయి. కాజీపేట, వరంగల్ స్టేషన్ల మీదుగా నిత్యం సుమారు 200కు పైగా గూడ్స్, ప్యాసింజర్ రైళ్లు నడుస్తున్నాయి. వీటితో పాటు భూపాలపల్లి, గోదావరిఖని, మణుగూరు, కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో ఉన్న బొగ్గు రవాణా కాజీపేట మీదుగానే జరుగుతోంది. ఎక్కువ ఆదాయం వచ్చే జంక్షన్లలో కాజీపేట ముందంజలో ఉంది.

**2019లో పీయూష్ గోయెల్ ప్రకటన..**

తెలంగాణలో ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్ రైల్వే డివిజన్లు మాత్రమే ఉన్నాయి. ఆ రెండు కార్యాలయాలు ఒకే చోట ఉండటంతో వాటిని వేరుగా చూడటం లేదు. ఇక



సికింద్రాబాద్ డివిజన్కు అతి సమీపంలో ఉండటంతో కాజీపేటకు డివిజన్ ఇవ్వటం కుదరటం లేదని కేంద్రం చెబుతోందని.. అయితే విజయవాడకు కేవలం 30కి.మీ. దూరంలోనే ఉన్న గుంటూరును డివిజన్ చేసినప్పుడు హైదరాబాద్, సికింద్రాబాద్కు 120కి.మీ. దూరంలో ఉన్న కాజీపేటను డివిజన్ చేయటంలో అభ్యంతరం ఎందుకనే ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. నల్లగొండ జిల్లాలో కొంత భాగం గుంటూరు డివిజన్లో, మరికొంత భాగం సికింద్రాబాద్లో కొనసాగుతోంది. ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు కాజీపేట డివిజన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ వచ్చింది. వాస్తవానికి 2019లోనే కేంద్ర రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయెల్ దీనిపై స్పష్టతనిచ్చారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవకాశం లేదని లోక్సభ వేదికగా వెల్లడించారు. అయినా... రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఈ అంశాన్ని ప్రధాని, కేంద్ర మంత్రుల దృష్టికి తెస్తూనే ఉన్నారు.రాష్ట్ర విభజన సమయంలోనే తెలంగాణలోని వరంగల్ జిల్లా కాజీపేటలో 'ఇంటెగ్రల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ(ఐసీఎఫ్)'ని ఏర్పాటు చేస్తామం టూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

**పునర్విభజన చట్టం ప్రకారం..**

రాష్ట్ర అపాయింట్మెంట్ డే నుంచి ఆరు నెలల్లోగా భారతీయ రైల్వే ఫీజిబిలిటీ స్టడీ చేస్తుందంటూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లోని 13వ షెడ్యూలు, ఐటెమ్ నెంబర్ 10 స్పష్టతనిచ్చింది. రైల్వే కనెక్టివిటీని పెంచడానికి కృషి చేస్తుందని వెల్లడించింది. ఫీజిబిలిటీ స్టడీ కోసం రైల్వే సీనియర్ అధికారులతో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఎలాంటి పురోగతి లేదు. అయితే... 2019 నవంబర్లోనే పీయూష్ గోయెల్ దీనిపై స్పష్టతనిచ్చారు. అప్పట్లో బీఆర్ఎస్ ఎంపీ రంజిత్రెడ్డి కోచ్ ఫ్యాక్టరీ గురించి లోక్సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ... కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవకాశం లేదని వెల్లడించారు. అయినా... రాష్ట్రం తరపున అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కేంద్రానికి విజ్ఞప్తులు పంపారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కోరారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కోచ్ ఫ్యాక్టరీ కోసం రూ.380 కోట్ల విలువైన 150.5 ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించింది. రైల్వే శాఖ 60 ఎకరాలను మాత్రమే అడిగితే... రాష్ట్రం ఏకంగా 150 ఎకరాల స్థలాన్నిచ్చింది. వాస్తవానికి భారతీయ రైల్వేలోని 17 జోన్లలో దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచే అత్యధిక ఆదాయం వస్తుంది.

**రైల్వే కనెక్టివిటీ ..**

తెలంగాణలో రైల్వే కనెక్టివిటీ చాలా తక్కువగా ఉంది. కానీ... జోన్ పరిధిలో కోచ్ ఫ్యాక్టరీలు, ఓవర్హాలింగ్ వర్క్షాప్లు లేవు. దక్షిణ మధ్య రైల్వే జోన్కు అవసరమైన ప్యాసెంజర్ కోచ్లను పెరంబుదూరు ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని నుంచి తెప్పించుకుంటున్నారు. ఈ దృష్ట్యా ఇక్కడ కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలంటూ 1969 తెలంగాణ ఉద్యమ కాలం నుంచే డిమాండ్ ఉంది. అప్పట్లోనే ఉద్యమకారులు కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలంటూ పోరాడారు. తెలంగాణకు ప్రతిపాదించిన కోచ్ ఫ్యాక్టరీని పంజాబ్కు తరలించారు. దాంతో మొండి చెయ్యే ఎదురైంది. ఎట్టకేలకు విభజన చట్టంలో మరోసారి కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామంటూ ప్రకటించారు. ఈసారి కూడా హామీ నెరవేరడం లేదు.

**కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో ప్రయోజనం**

కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో రాష్ట్రానికి పలు రకాల ప్రయోజనాలు ఉన్నాయి. దాదాపు రూ.500 కోట్లతో ఏర్పాటు చేసే కోచ్ ఫ్యాక్టరీతో దాదాపు 2000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. దీనికి బదులుగా కాజీపేటలో 'పీరియాడికల్ ఓవర్హాలింగ్ వర్క్షాప్'ను ఏర్పాటు చేస్తామని రైల్వే శాఖ ప్రకటించింది. దీని వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదన్న అభిప్రాయా లున్నాయి. కోచ్లను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీని పక్కన పెట్టి, గూడ్స్ వ్యాగన్ల మెయింటెనెన్స్కు సంబంధించిన ఓవర్హాలింగ్ వర్క్షాప్ను పెడితే ప్రయోజనమేమిటని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రశ్నిస్తున్నారు.

# భారత్‌లో కూడా సోషల్ మీడియాపై నియంత్రణ

ఆస్ట్రేలియా మోడల్ అమలు చేస్తారా..

సోషల్ మీడియా ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలో లభించే అశ్లీల, అభ్యంతరకరమైన కంటెంట్ నుంచి పిల్లలను దూరంగా ఉంచాలనే ఆందోళన రోజురోజుకు తల్లిదండ్రుల్లో పెరుగుతోంది. అయితే కఠినమైన చట్టపరమైన నిబంధనలు లేకపోవడంతో వీటిని నడుపుతున్న కంపెనీలు భారతదేశంలో పెద్ద ఎత్తున డబ్బు సంపాదిస్తున్నాయి. కానీ ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియాను నియంత్రించడానికి చట్టాలు తీసుకొస్తున్నారు. ప్రభుత్వమే స్వయంగా రంగంలోకి దిగి పరిమితులు విధిస్తుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల ఆస్ట్రేలియాలో 16 ఏళ్ల లోపు యువత సోషల్ మీడియా వినియోగించడాన్ని నిషేధించారు. దీంతోపాటు ఫ్రాన్స్, లండన్ వంటి దేశాల్లో కూడా ఈ రూల్స్ తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నారు.




**అభిప్రాయాలను కోరిన మంత్రి**

అయితే ఇదే రూల్స్ ప్రస్తుతం ఇండియాలో కూడా అమలు చేయాలని చర్చ మొదలైంది. భారతదేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో మాట్లాడుతూ సోషల్ మీడియా, %ాు% ప్లాట్‌ఫారమ్‌లలో అసభ్యకరమైన కంటెంట్‌ను అరికట్టడానికి ప్రస్తుత చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరం ఉందని ప్రస్తావించారు. ఈ అంశాన్ని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పరిశీలించాలని లోక్‌సభలో సమాచార, ప్రసార శాఖ మంత్రి అన్నారు. ఈ విషయంలో మరింత కఠినమైన చట్టాలను రూపొందించేందుకు ఏకాభిప్రాయాన్ని రూపొందించాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ ఎంపీ అరుణ్ గోవిల్ అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానమిచ్చారు.

**ప్రశ్నించిన ఎంపీ**

లోక్‌సభలో గందరగోళం మధ్య, అరుణ్ గోవిల్ '%ాు% ప్లాట్‌ఫారమ్‌లో చూపించేవి చాలా అసభ్యకరంగా ఉన్నాయని అరుణ్ గోవిల్ ప్రశ్నించారు. ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లో వస్తున్న ఈ కంటెంట్‌ని కుటుంబంతో కలిసి కూర్చుని చూసే పరిస్థితి లేకుండా మారిందన్నారు. దీంతో మన నైతిక విలువలు పతనమవుతున్నాయని గుర్తు చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో అడల్ట్ కంటెంట్‌ను నిరోధించడానికి ప్రస్తుత విధానం ఏంటో మంత్రి మాకు చెప్పగలరా అని ప్రశ్నించారు. ఈ ప్లాట్‌ఫారమ్‌ల దుర్వినియోగాన్ని నిరోధించడంలో ప్రస్తుత చట్టాలు ప్రభావవంతంగా లేవన్నారు. ప్రస్తుత చట్టాన్ని మరింత కఠినతరం చేయడానికి ప్రభుత్వం ఏ ప్రతిపాదనను కలిగి ఉందని అడిగారు.

**ఇక్కడ చట్టం సిద్ధం**

ఇటీవల ఆస్ట్రేలియా ప్రతినిధుల సభలో 16 ఏళ్లలోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచే బిల్లుకు అనుకూలంగా 102 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 13 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఆ బిల్లు ప్రకారం ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్, ఫేస్‌బుక్, స్నాప్‌చాట్, ఎక్స్‌తో సహా ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు 16 ఏళ్లలోపు పిల్లలు ఈ ఖాతాలను కలిగి ఉన్నట్లు తేలితే ఆయా కంపెనీలపై 50 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్ల (రూ. 274 కోట్లు) వరకు జరిమానా విధించబడుతుంది. ప్రతిపాదిత చట్టానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయడానికి సోషల్ మీడియా కంపెనీలకు ఒక సంవత్సరం సమయం ఇవ్వబడుతుంది. ఆ తర్వాతే వారికి ఆర్థిక జరిమానా విధిస్తారు.

# కుంభమేళకు సిద్ధమవుతున్న అలహాబాద్



**లక్నో :** కుంభమేళా అనేది భారతీయ సంస్కృతికి సంబంధించిన ఒక ప్రధాన మతపరమైన, సాంస్కృతిక కార్యక్రమం. ఇది ప్రతి 12 సంవత్సరాలకు ఒక నిర్దిష్ట ప్రదేశంలో నిర్వహించబడుతుంది. ఇది ప్రత్యేకంగా నాలుగు ప్రధాన ప్రదేశాలలో ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్), హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్‌లలో నిర్వహించబడుతుంది. ఈ కుంభ మేళా సమయంలో స్నానం చేస్తే మోక్షం లభిస్తుందని నమ్మకం. హిందూ మత పరమైన దృక్కోణంలో కుంభమేళా చాలా ముఖ్యమైనది. ఇది ప్రతి 12 సంవత్సరాలకు ఎందుకు వస్తుంది అనే దానితో ముడిపడి ఉన్న లోతైన నమ్మకాలు, పురాణాలు ఉన్నాయి. ఈ రోజు వాటి గురించి వివరంగా తెలుసుకుందాం..ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి మహా కుంభమేళా ఎందుకు నిర్వహించబడుతుందనే దాని వెనుక అనేక మత విశ్వాసాలు ఉన్నాయి. కుంభమేళా మూలం సముద్ర మథనానికి సంబంధించిన పౌరాణిక కథతో ముడిపడి ఉందని నమ్మకం. దేవతలు, రాక్షసులు కలిసి సముద్రాన్ని మథనం చేసినప్పుడు అమృతం ఉద్భవించింది. ఈ అమృతాన్ని పొందడానికి దేవతలు, రాక్షసుల మధ్య 12 దివ్య రోజుల పాటు యుద్ధం జరిగింది. ఈ 12 దివ్య రోజులు భూమిపై 12 సంవత్సరాలకు సమానమని నమ్మకం. ఈ సమయంలో అమృత భాండం నుంచి కొన్ని చుక్కలు 12 ప్రదేశాలలో పడ్డాయని.. ఆ అమృత బిందువులు నాలుగు భూమిపై పడ్డాయని కూడా నమ్ముతారు. కనుక ఈ ప్రదేశాల్లో కుంభమేళా నిర్వహిస్తారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం గురు గ్రహం 12 సంవత్సరాలలో 12 రాశుల చుట్టూ తిరుగుతుంది. గురు గ్రహం ఒక నిర్దిష్ట రాశిలో ఉన్నప్పుడు అదే సమయంలో కుంభమేళా నిర్వహించబడుతుంది.

మహా కుంభమేళా 2025 స్నానం చేసేందుకు ముఖ్యమైన తేదీలు

మొదటి రాజ స్నానం 13 జనవరి 2025న పుష్య పౌర్ణమి రోజున నిర్వహించనున్నారు.

డబ్బులకు ఇబ్బందా.. నెమలి ఈకను ఇంట్లో ఈ దిశలో పెట్టి చూడండి

రెండవ రాజ స్నానం మకర సంక్రాంతి 14 జనవరి 2025 రోజున చేస్తారు.

మూడవ రాజ స్నానం 2025 జనవరి 29న మౌని అమావాస్య రోజున చేస్తారు.

నాల్గవ రాజ స్నానం వసంత పంచమి, 3 ఫిబ్రవరి 2025 రోజున చేస్తారు.

ఐదవ రాజ స్నానం మాఘ పూర్ణిమ, 12 ఫిబ్రవరి 2025 రోజున చేస్తారు.

2025 ఫిబ్రవరి 26న మహాశివరాత్రి రోజున చివరి రాజ స్నానం చేస్తారు.

2025లో మహా కుంభ మేళా ఎప్పుడు నిర్వహిస్తారంటే..

ఈ సంవత్సరం మహా కుంభ మేళా 13 జనవరి 2025 నుంచి ప్రయాగ్‌రాజ్‌లో ప్రారంభం కానుంది. మహా కుంభ మేళా సమయంలో సంగమంలో స్నానం చేయడం వల్ల పుణ్యఫలితాలు లభిస్తాయని నమ్మకం.12 ఏళ్ల తర్వాత ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభ మేళా నిర్వహించనున్నారు. మహా కుంభ మేళా 2025 ఫిబ్రవరి 26న మహా శివరాత్రి రోజున ముగుస్తుంది.కుంభమేళా సమయంలో పవిత్ర నదులలో స్నానం చేస్తే మోక్షం లభిస్తుందని నమ్మకం. ఈ సమయంలో ఈ నదుల నీరు అమృతం వలె స్వచ్ఛంగా మారుతుందని నమ్ముతారు. కుంభమేళాలో స్నానం చేయడం వల్ల సకల దేవతల ఆశీస్సులు లభిస్తాయని నమ్ముతారు. కుంభమేళాలో స్నానం చేయడం వల్ల సమస్త పాపాలు నశించి మోక్షం లభిస్తుంది. కుంభమేళా సందర్భంగా లక్షలాది మంది భక్తులు పవిత్ర నదుల్లో స్నానాలు ఆచరిస్తారు. ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్)లో నిర్వహించే కుంభమేళాలో రాయల్ స్నానానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. గంగా, యమునా, సరస్వతి నదులు ఇక్కడ కలుస్తాయి కనుక ఈ ప్రాంతానికి ప్రత్యేక మతపరమైన ప్రాముఖ్యత ఉంది. మత విశ్వాసాల ప్రకారం ఇక్కడ స్నానం చేయడం వల్ల విశేష పుణ్యం లభిస్తుంది.


## మీ తీరు పద్ధతిగా లేదు.. ప్రతిపక్ష సభ్యులపై రాజ్యసభ చైర్మన్ ఆగ్రహం..

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమై నేటికి మూడు రోజులైంది. మూడు రోజుల నుంచి ఉభయసభలను అమెరికాలో అదానీ సంస్థపై కేసుల అంశం కుదిపేస్తుంది. అదానీ సంస్థపై కేసుల గురించి చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. దాంతో సభలు వాయిదాపడుతూ వస్తున్నాయి. గురువారం కూడా ప్రతిపక్షాల ఆందోళనల నడుమ ఉభయసభలు రేపటికి వాయిదాపడ్డాయి. ఈ క్రమంలో పెద్దల సభను రేపటికి వాయిదా వేసే ముందు రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ప్రతిపక్ష సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఛాంబర్ కేవలం చర్చలకు వేదిక కాదని, అంతకంటే ఎక్కువని, సభ ప్రతిష్ఠను దిగజార్చే చర్యలకు పూనుకోవద్దని ధన్‌కర్ మండిపడ్డారు. పార్లమెంట్‌లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంపై చర్చలు జరగాలని అన్నారు. పార్లమెంటరీ వివాదం ప్రజాస్వామ్యాన్ని బలహీనం చేస్తుందని అసహనం వ్యక్తం చేశారు.

# సంబరాల సభ.. హాసన్‌లో నిర్వహణకు సీఎం కసరత్తు

**2 లక్షల మంది సమీకరించే యత్నం**

**– దేవెగౌడపై పంతం కోసమే**



**బెంగళూరు:** ఒకే దెబ్బకు రెండు పిట్టలు అనేలా సీఎం సిద్దరామయ్య వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. 'ముడా' కేసులో తనపై వచ్చిన ఆరోపణలను తిప్పికొట్టడంతోపాటు ఉప ఎన్నికల్లో జేడీఎస్ పార్టీ ఓటమితో ఖంగు తిన్న తరుణంలోనే బలప్రదర్శనకు సిద్ధమయ్యారు. మూడు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో చన్నపట్టణలో నిఖిల్ ఓటమి అధికార కాంగ్రెస్?కు ఎనలేని సంతోషాన్ని కలిగించింది. చన్నపట్టణ ఎన్నిక ఓ విధంగా మాజీ ప్రధాని దేవెగౌడ, సీఎం సిద్దరామయ్యల మధ్య సమరం అనిపించేలా సాగింది. సిద్దరామయ్య ప్రభుత్వం కూలేంతవరకు విశ్రమిం చేది లేదని దేవెగౌడ శపథం బూని ప్రచారం చేశారు. ఎన్నికల్లో సిద్దరామయ్య కూడా ధీటుగానే పర్యటించి సవాళ్లు విసిరారు. దేవెగౌడ ఒక్కలిగలలో ఒకరికి కూడా ఎదగనివ్వ లేదన్నారు. తాను బీసీ అనే కారణంతో వ్యతిరేకిస్తారన్నారు. కానీ వైకే రామయ్య, నాగేగౌడ, బచ్చేగౌడ, వరదేగౌడ, పుట్టణ్ణ, చలువరాయస్వామి, బాలకృష్ణ, బైరేగౌడ, కేఆర్ పేట చంద్రశేఖర్ వంటి ఎంతోమందిని ఎదగనివ్వకుండా తొక్కిపెట్టారని ఆరోపించారు. డీకే శివకుమార్, డీకే సురేశ్‌లను ముగించాలని ప్రస్తుతం కంకణం కట్టుకున్నారన్నారు. తాను జీటీ దేవేగౌడకు ముందుగానే హెచ్చరించానని లేదంటే ముగిస్తారని హెచ్చరించానన్నారు. కొడుకులాంటివారని చెప్పుకొంటూనే బీఎల్ శంకర్, వైకే రామయ్యలను ముగించారని ప్రచారం చేశారన్నారు. ఉప ఎన్నికల ఫలితాలతో జేడీఎస్ పార్టీకి రామనగరలో ఉనికి లేకుండా పోయింది. హాసన్‌లోనూ ఎంపీ సీటు కోల్పోవడంతో భారీ దెబ్బ పడింది. ఇటువంటి తరుణంలోనే దేవెగౌడ కంచుకోటగా ఉండే హాసన్‌లో భారీ సమావేశం నిర్వహించేందుకు సీఎం సిద్దరామయ్య కసరత్తు చేస్తున్నారు. మండ్య, మైసూరులనుంచే కనీసం 2లక్షలమందిని సమీకరించే ఆలోచనలో ఉన్నారు. భారీ సమావేశం ద్వారా సిద్దరామయ్య తన ప్రతిష్టను పెంచుకునేందుకు సిద్ధమయ్యారు. ఆయనకు ఆప్తులుగా ముద్రపడిన మంత్రులు మహదేవప్ప, రాజణ్ణలను రంగంలోకి దింపారు.

## హెచ్ఐఎల్ రాఘవేంద్ర కాలనీలో అనారోగ్యం తో మృతి చెందిన పనిమనిషి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 28:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ హెచ్ ఏ ఏ ఎల్ రాఘవేంద్ర కాలనీ లో సావిత్రి (45)అనే మహిళ గత 15 సంవత్సరాల నుండి ఇళ్లల్లో పని చేసుకుంటూ జీవనం సాగిస్తుండేది. గత 15 రోజుల కిందట డెంగ్యూ జ్వరం తో హాస్పిటల్ లో చేరిన ఆమెకు రక్త కణాలు తక్కువై ప్రమాదవశాత్తు మృతి చెందింది. మృతురాలు సావిత్రి కి నలుగురు కూతుళ్లు ఉన్నారు. ప్రస్తుతం పిల్లలు వారి అమ్మమ్మ తో ఉంటున్నారు. ఆర్థిక పరిస్థితి బాగా లేక ఇబ్బందులు పడుతున్న వారిని చూసి మానవత్వం తో చలించి పోయిన కాలనీవాసులు వారి కుటుంబానికి సహాయార్థం గా నగదు జమ చేసి సావిత్రి పిల్లలకు అంద జేశారు. పనిమనిషి కుటుంబానికి తోడుగా నిలిచిన ఆ కాలనీ మరి ఎన్నో కాలనీలకు ఆదర్శంగా నిలిచాయంటున్నారు చుట్టూ పక్కల కాలనీల వాసులు

## బాలానగర్ జోన్ పోలీసు స్టేషన్ ల అధికారుల తో సమావేశమైన సి పి అవినాష్ మహంతి





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 28:** సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి బాలానగర్ జోన్ పరిధిలోని ఎనిమిది పోలీస్ స్టేషన్ లో అధికారులతో రివ్యూ మీటింగ్ చేశారు. ఈ సంవత్సరంలో రిపోర్టైన కేసులు వాటి వివరాలు పెండింగ్ కేసుల పై వివరాలను తెలుసుకొని వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి దిశా నిర్దేశం చేశారు. వివిధ లాంగ్ పెండింగ్ కేసుల గురించి ఇతర ముఖ్యమైన కేసుల గురించి రివ్యూ నిర్వహించారు. ఈ రివ్యూ మీటింగ్ లో బాలానగర్ డిసిపి కే. సురేష్ కుమార్ సైబర్ క్రైమ్ డిసిపి క్రైమ్స్ డిసిపి ఎస్ఓటి డిసిపి ఏసిపి బాలానగర్, ఏసిపి కూకట్ పల్లి, 8 పోలీస్ స్టేషన్ ల ఇన్ స్పెక్టర్ లు డిఐ లు ఎస్సైలు పాల్గొన్నారు

## మేడిపల్లి-పర్వతాపూర్ సిసి రోడ్డు పనులు ప్రారంభం

– ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేయర్ అమర్ సింగ్,కార్పొరేటర్లు సుభాష్ నాయక్,బండారి మంజుల రవీందర్



**షణ్ముఖ వెలుగు , మేడిపల్లి ప్రతినిధి నవంబరు 28:** పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి – పర్వతాపూర్ ప్రధాన రహదారి నూతన సిసి రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేయర్ అమర్ సింగ్ 2 వ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్,15 వ డివిజన్ కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ పాల్గొని రోడ్డు పనులను ప్రారంభించారు. నిత్యం అత్యంత రద్దీగా ఉండే మేడిపల్లి పర్వతాపూర్ ప్రధాన రహదారి సరిగ్గా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్ బండారి మంజుల రవీందర్ రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేసి నేడు సీసీ రోడ్డు ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, సీనియర్ నాయకులు బండారి రవీందర్, పలువురు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీఈఓ ను సన్మానించిన మండల విద్యాధికారి జయరాములు



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 28:** వనపర్తి జిల్లా డిఇఓ గా గురువారం పదవి బాధ్యతలు స్వీకరించిన అబ్దుల్ ఘని ను పెబ్బేరు మండల విద్యాధికారి జయరాములు వనపర్తి జిల్లా కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com